Tele Fax: 040-27605150

# ANDHRA PRADESH TEACHERS' FEDERATION (APTF)

(Recognised by Govt. of A.P., GO. Ms. No.94,GAD (S.W) Dt.8.3.1999)
(Civil Services Joint Staff Council Permanent Membership G.O.Ms. No.311, GAD(SW) Dt.29-9-04
(Affiliated to All India Federation of Educational Associations - Kanpur)
(Established:1944) (Hyd.Regd.1938) (Re-organised :1987)
Office :1-1-230/21, 1st Floor, The Arvind Store Lane, Chikkadpally,
Hyderabad-500 020.
email : aptf.1938@yahoo.co.in & aptfhyderabad@yahoo.com.

Regd.No.1938

INSPIRING LEADER
MARPU BALAKRISHNAMMA., (Ex.MLC)

President
A. SADASIVA RAO
Cell: 94401 52332

Hon'ble President
K.SUBBA REDDY
Cell:9440351683

General Secretary
G.HRUDAYA RAJU
Cell: 94402 77332

**లేఖ నెం: 33/ఎ.పి.టి.ఎఫ్.-1938/2014**

హైదరాబాద్,
తేది: 01.10.2014

**గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**

**హైదరాబాద్.**

*అయ్యా!*

**విషయము:** **సర్వీసు అసోసియేషన్ - ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (రి.నెం.1938) ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యలు - పరిష్కారానికై పోస్టుకార్డు కార్యక్రమము చేపట్టుట - గురించి.**

**సూచిక:** 1. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎపిటిఎఫ్ ప్రాతినిధ్యం తేది:09.07.2014.

2. ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తేది: 29.09.2014 నిర్ణయాలు

*****

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక పై సూచిక (1) మేరకు ఎపిటిఎఫ్ (రి.నెం.1938) ఉపాధ్యాయ - విద్యారంగ సమస్యల పరిష్కారానికి లేక్‌వ్యూ గెస్ట్ హౌస్, హైదరాబాదు నందు తమరికి ప్రాతనిధ్యం చేయడం జరిగింది. ప్రాతినిధ్యాలకు ముఖ్యమంత్రిగారి కార్యాలయం నుండి రెఫరెన్స్ నెంబర్లను కేటాయించినందులకు కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

విద్యారంగానికి "పునాది" అయిన పూర్వప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా రూపొందించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతపం చేయాల్సిన అవశ్యకత వుంది. అదేవిధంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కేవలం ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఆధారంగా కాకుండా ప్రతి సబ్జక్టుకు ఒక టీచరు, మీడియం వారిగా స్టాఫ్ ప్యాటర్న్ అనుసరించి ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాల్సి వుంది. ప్రస్తుతం విద్యాశాఖ అనుసరిస్తున్న వైఖరి పాఠశాలల మరియు టీచర్ల రేషనలైజేషన్ నిబంధనల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలహీనపడే అవకాశాలున్నాయి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బలోపేతానికి కృషి చేయగలదని ఎపిటిఎఫ్ ఆశిస్తుంది.

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పెన్షనర్లు ఎదురుచూస్తున్న 10వ వేతన సవరణ (పిఆర్‌సి) నివేదికను ఇప్పటికైనా ప్రభుత్వ అంతర్జాలం నందు వుంచి, జులై 2013 నుండి మెరుగైన ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయులకు వర్తించేటట్లుగా హెల్త్‌కార్డులు ఉత్తర్వులను జారీ చేసి అమలు చేయాలి.

విద్యాహక్కు చట్టం ప్రకారం అని నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక పాఠశాలల పనివేళలను పెంచడం జరిగింది. పాత పనివేళలు విద్యాహక్కు చట్టానికి ఏ మాత్రం భిన్నంగాలేవు అని మీదృష్టికి తెస్తున్నాము. పాఠశాలల్లో ఎనిమిది పిరియడ్ల నుండి 9 పిరియడ్లు చేయడం ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తగిన స్టాఫ్ లేనికారణంగా ప్రయోజనకరంగా లేదు. పూర్వపు పనివేళలనే కొనసాగించాలని మీ దృష్టికి తెస్తున్నాము. విద్యాశాఖలో 90% సమస్యలు ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు నిబంధనలు లేని కారణంగా ఉత్పన్నమైనవే అధికం. మీ ఆధ్వర్యంలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఉపాధ్యాయులందరికి నమ్మకం. ఎయిడెడ్ టీచర్ల పదవీ విరమణ 60 ఏళ్ళ వర్తింపు జూన్ 2 నుండి చేయాలి.

గత ప్రభుత్వంలో జీ.వోల జారీ వరకు వచ్చి ఆగిపోయిన సమస్యలను మరియు కొత్త సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 27, 28 మరియు 29 తేదీలలో నెల్లూరులో ఎపిటిఎఫ్ శిక్షణా కార్యక్రమాలు మరియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉపాధ్యాయ – విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 10 నుండి అక్టోబరు 31, 2014 వరకు "పోస్టుకార్డు ఉద్యమాన్ని" నిర్వహించాలని ఎపిటిఎఫ్ నిర్ణయించింది.

కావున మేము మీ దృష్టికి తీసుకొస్తున్న "సమస్యల పత్రం"లోని అంశాలను పరిశీలించి తక్షణమే పరిష్కరించగల వాటిని మరియు దశలవారీగా పరిష్కరించగల వాటిని ఎపిటిఎఫ్‌తో చర్చించి ఉత్తర్వులను విడుదల చేయవలయునని కోరుచున్నాము.

ధన్యవాదములతో

తమ విశ్వసనీయమైన

G. Hrudaya Raju

**(జి. హృదయరాజు)**

ప్రధాన కార్యదర్శి, ఏపిటిఎఫ్

**(ఇందుతో సమస్యల పత్రం జతపరచడమైనది)**.

**ఇందు కాపీలను సమర్పించడమైనది:**

1. గౌ॥ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు, ఆం॥ప్ర॥ ప్రభుత్వం హైదరాబాద్
2. గౌ॥ మానవ వనరులశాఖ మంత్రిగారు, ఆం॥ప్ర॥ ప్రభుత్వం హైదరాబాద్
3. గౌ॥ ముఖ్య కార్యదర్శిగారు, పాఠశాల విద్య, ఆం॥ప్ర॥ ప్రభుత్వం హైదరాబాద్
4. గౌ॥ కమీషనర్ మరియు సంచాలకులుగారు, పాఠశాల విద్య ఆం॥ప్ర॥ ప్రభుత్వం హైదరాబాద్
5. గౌ॥ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టరుగారు, ఎస్.ఎస్.ఏ, ఆం॥ప్ర॥ ప్రభుత్వం హైదరాబాద్
6. ఆఫీసు కాపీ.

# సమస్యల పత్రము:

1. 10వ పిఆర్‌సి నివేదికను అంతర్జాలంలో వుంచి బహిర్గతం చేయాలి. జులై, 2013 నుండి మెరుగైన ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి.

2. అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులను మంజూరు చేయాలి.

3. పెంచిన పాఠశాలల పనివేళలపై ప్రభుత్వం పున:సమీక్షించి పాత పనివేళలనే కొనసాగించాలి.

4. ఎయిడెడ్ టీచర్ల పదవీ విరమణ వయసు 60 ఏళ్లు వర్తింపును జూన్ 2, 2014 నుండి కొనసాగించాలి.

5. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయుల శాశ్వత ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను రూపొందించుటకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి శాశ్వత పరిష్కారాన్ని చూపాలి. నిలిచిపోయిన ఉప విద్యాధికారులు, డైట్, జూనియర్ కళాశాలల లెక్చరర్‌లు, మండల విద్యాశాఖాధికారులు మరియు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ప్రమోషన్లను అర్హతగల సీనియర్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలి.

6. పండిట్, పి.ఇ.టి. పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ జి.ఓ.ను వెంటనే విడుదల చేయాలి.

7. రూ.398/- వేతనంతో పనిచేసిన సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
   2001, 2002 డిఎస్‌సి అన్‌ట్రైన్డ్ ఎస్‌సి, ఎస్‌టి టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.

8. మున్సిపల్ యాజమాన్య టీచర్ల సర్వీసు రూల్స్‌ను రూపొందించాలి.

9. ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానంగా "పూర్వ ప్రాథమిక పాఠశాలలను" ఏర్పాటు చేయాలి.

10. ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి.

11. విద్యా హక్కు చట్టం సి.సి.ఇ. నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు బహుళ తరగతి భోదన దృష్ట్యా విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని 1:20 కి తగ్గించాలి.

12. అప్‌గ్రేడ్ చేసిన ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో మీడియం వారీగా స్టాఫ్ పాట్రన్ ప్రకారం అన్ని సబ్జెక్టు పోస్టులను నింపాలి.

13. హిందీలో ఉత్తీర్ణతా మార్కులు 35 చేసినందున 3 నుండి 6 పిరియడ్‌లు చేస్తూ అదనంగా ఒక పోస్టును ఇవ్వాలి.

14. జి.ఓ.నెం.55, తేది: 23.04.2011 నకు సవరణ చేసి ప్రస్తుత రేషనలైజేషన్ జరపాలి.

15. ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రహరీ గోడలను నిర్మించాలి.

16. ప్రతి పాఠశాలకు ఒక వాచ్‌మెన్, స్వీపర్ పోస్టులు మరియు ఉన్నత పాఠశాలల్లో రికార్డు అసిస్టెంట్ / క్లర్క్‌ను నియమించాలి.

17. బాల బాలికలకు ప్రత్యేకంగా టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేస్తూ అన్ని మౌలిక వసతులు కల్పించాలి.

18. బాల బాలికల విద్యకు కుటుంబ పేదరికం అడ్డు రాకుండా విద్యార్థుల అవసరాలన్నీ ప్రభుత్వం తీర్చాలి.

19. 2013 సంవత్సరం వేసవి కాలంలో బదిలీ ఉత్తర్వులు పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే వారిని రిలీవ్ చేయాలి.

.....4

20. రాష్ట్ర బడ్జెట్‌లో 20% విద్యా రంగానికి ఖర్చు చేయాలి.
21. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో మాతృభాషా మాధ్యమాన్ని అమలు చేయాలి.
22. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలలో పెట్టిన విద్యారంగ, ఉపాధ్యాయ, ఉద్యోగ సంబంధిత అంశాలను తప్పక అమలు చేయాలి.
23. అప్‌గ్రేడ్ చేస్తున్న పండిట్ మరియు పి.ఇ.టి. పోస్టులను అన్ని యాజమాన్యాల పాఠశాలకు వర్తింప జేయాలి.
24. అప్రయత్న పదోన్నతి పథకంలో ఎస్‌పిపి-2 ను మంజూరు చేసేందుకు టెస్ట్‌లతో సంబంధం లేకుండా 45 సం॥-50 సం॥ వయస్సు దాటిన వారికి మినహాయింపునివ్వాలి.
25. అర్థ వేతన సెలవులను నగదుగా మార్చుకొను ఎన్‌క్యాష్‌మెంట్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.
26. అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలి.
27. ప్రతీ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్, కంప్యూటర్ బోధకుని, మంజూరు చేయాలి.
28. నెలవారీ ప్రమోషన్‌లను అడ్‌హాక్‌గా భర్తీ చేయాలి. ఆయా ఖాళీలు బదిలీల సందర్భంగా ప్రదర్శించాలి.
29. భాషా పండితులు, ఎయిడెడ్ ఉపాధ్యాయులు పొందుతున్న ఆర్థిక రాయితీలను కాలరాస్తున్న 1/2005, 37/2005లను చట్టాలను బేషరతుగా రద్దు చేయాలి.
30. చిత్తూరు జిల్లాలో 2008- డి.యస్.ఇ.లో భాషా పండితులుగా ఎంపిక కాబడినప్పటికి 14 మందిని ఎస్.జి.టి.లుగా నియమించడం జరిగింది. ఇప్పుడు ఖాళీలున్నందున వారిని భాషా పండితుల పోస్టులలోనికి పంపవలసినదిగా కోరుచున్నాము.
31. ఎయిడెడ్ పాఠశాలలో ప్రమోషన్‌లు - రిక్రూట్‌మెంట్లు జరపాలి.
32. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఎ.పి.జి.ఎల్.ఐ., జి.పి.ఎఫ్., జి.ఐ.ఎస్. అమలు చేయాలి.
33. ఎయిడెడ్ ఉపాధ్యాయులు బడ్జెట్ కంట్రోల్ ఎత్తివేసి ఆఫీస్ ఆఫ్ హెడ్‌లో జీతాలు విడుదల చేయాలి. బడ్జెట్ కంట్రోల్ ఎత్తివేయాలి, 62 జి.వో. కు సవరణ తీసుకొని రావాలి.
34. 150 మంది విద్యార్థులు మించిన ప్రాథమిక పాఠశాలల్లో అదనంగా హెచ్.ఎమ్. పోస్టను & ప్రతి ప్రాథమికోన్నత పాఠశాలల్లో హెచ్.ఎమ్. పోస్టను మంజూరు చేయాలి.
35. 2001, 2002 డి.యస్.ఇ. వారికి పాత పెన్షన్ స్కీం వర్తింప జేయాలి. 2001, 2002 డి.యస్.సి.లలో నియుక్తులై 01.09.2004 తర్వాత రెగ్యులర్ అయి మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కుటుంబ పెన్షన్ స్కీం అమలుపరచాలి.
36. విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల, ఉద్యోగుల పిల్లలకు అన్ని స్థాయిల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలి.
37. ఎల్‌టిసి పథకానికి ప్రత్యామ్నాయ పథకాన్ని ప్రవేశపెట్టాలి.
38. రద్దు చేసిన డిసిఇబిని పునరుద్ధరించి విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగించాలి.
39. ఎ.పి.టి.ఎఫ్.-ఫ్యాప్టో - జె.ఎ.సి.లతో చేసిన ఒప్పందాలను అమలు చేయాలి.

పై సమస్యల పరిష్కారానికి ఎ.పి.టి.ఎఫ్. సభ్యులతో చర్చించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ...

**- ఎ.పి.టి.ఎఫ్.-1938**